## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు.

శామీర్‌పేట, అక్టోబర్7: ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజ్ కుమార్‌యాదవ్, మేనేజర్ శ్రావణ్‌కుమార్, నర్సింగ్‌రావు, కృష్ణారెడ్డి, లబ్ధి దారులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా..



చౌదరిగూడలోని దుర్గమ్మ తల్లి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న భద్రారెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 7: గ్రామాలు, పట్టణాలలోని ఆలయాల అభివృద్ధికి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా సహకారం అందిస్తున్నామని మల్లా రెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి తెలిపారు. మండల పరిధి చౌద రిగూడలోని దుర్గమ్మ తల్లి ఆలయం చుట్టు వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమా దేవి, మాజీ సర్పంచ్ రాములు మండల మహిళా అధ్యక్షురాలు మంగ, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, సందీప్ రెడ్డి, సుజాత, నర్సింహ ,నాగేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని వినతి



కమిషనర్ రామలింగంకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

జవహర్‌నగర్, అక్టోబర్ 7: కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో హర్షిత ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు కమిషనర్ రామలింగంను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హరిత ఎన్‌క్లేవ్‌ను త్వరలోనే సందర్శించి మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. కాలనీవాసులు వీధి దీపాలు, డ్రైనేజీ, సీసీరోడ్లు, పార్కులు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరి రుక్మాధర్, లక్ష్మినర్సింహ, శివకు మార్ పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

బోడుప్పల్, అక్టోబర్7: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్ బొల్లిగూడెం మీదుగా మల్లాపూర్‌కు బస్సు సర్వీసుల సంఖ్య పెంచాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ చెంగిచర్ల డిపో మేనే జర్ కవితకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగా చెంగి చర్ల నుంచి సూరజ్‌నగర్ కమాన్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన మేనేజర్ కవిత ప్రస్తుతం నాలుగు బస్సులు సేవలందిస్తున్నాయని, వాటి సంఖ్యను పెంచేందుకు త్వరలో నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.సూరజ్‌నగర్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నర్సింహ, బబ్బి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



డిపో మేనేజర్ కవితకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ జంగయ్యయాదవ్.

## కార్పొరేట్ సంస్థలు పారదర్శకంగా వ్యవహరించాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7: కార్పొరేట్ సంస్థలు పారదర్శకంగా వ్యవహరించాలని బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ సూచిం చారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి కేజీఆర్ కళాశాలలో అఖిల భారత అకౌంటింగ్ అసోసియేషన్ సహకారంతో శనివారం 'కార్పొరేట్ రంగంలో స్వచ్ఛంద వివరణలు' అన్న అంశంపై జాతీయ సమ్మేళనం నిర్వహించారు. కళాశాల చైర్మన్ గోవింద రెడ్డి అధ్య క్షతన జరిగిన ఈ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ప్రైవేటీకరణ ద్వారా పెట్టుబడులు భారీగా పెరిగా యన్నారు. అయితే కార్పొరేటర్ రంగంలో నమ్మకమైన సమాచారం లేకపోవడంతో పెట్టు బడిదారులు, రుణదాతలు నష్టపోతున్నారన్నారు. కంపెనీ స్వచ్ఛందంగా తమ వ్యవహా రాలను వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ కంపెనీల చట్టం ద్వారా నిర్బంధ సమాచార వితరణతో పాటు స్వచ్ఛంద సమాచార విత రణ తోడైనప్పుడే ఉద్యోగులు, రుణదాతలు, వాటాదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యధిక కంపెనీలు అధికార సమా చారాన్ని తప్పుగా చూపుతూ మోసం చేస్తున్నాయన్నారు. వాటి తీరు ఎలా ఉంటుందో ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర పీవీ రమణరావు, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఫార్మసీ విభాగ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నాగారం మున్సిపాలిటీ నంబర్ వన్



నాగారం 5వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7:అభివృద్ధిలో నాగారం మున్సిపాలిటీ నంబర్ వన్ అని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సి పల్ పరిధిలోని 14వ వార్డు సంతోష్ నగర్ కాల నీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 15వ వార్డు నేతాజీ నగర్ కాలనీలో రూ. 11 లక్షలతో సీసీ రోడ్డు, 5వ వార్డులో రూ.3.50 లక్షలతో అన్నమయ్య కాలనీలో పార్కుకు ప్రహరీ, 5వ వార్డు అన్నమయ్య కాలనీలో రూ.3.50 లక్షలతో సీసీ రోడ్డు, 18వ వార్డు ఎస్సీ కాలనీలో రూ.3 లక్షలతో అంతర్గ మురికి కాలువ పనులు, 4వ వార్డు సంతోష్ నగర్ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, 4వ వార్డు ఆర్ఎల్ నగర్‌లో రూ. 6 లక్షలతో సీసీ రోడ్డు పనులను చైర్మన్ ప్రారంభిం చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్‌యా దవ్, కౌన్సిలర్లు లక్ష్మి, లావణ్య, వెంకట్‌రెడ్డి, హరిబాబు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీనివా స్, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహించాలి



కీసరలో పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న కీసర ఎంపీడీవో గ్యామా

కీసర, అక్టోబర్ 7: ప్రతి పనికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని ఎంపీడీవో గ్యామ సూచించారు కీసరలోనిపంచా యతీ కార్యాలయాన్ని శనివారం ఎంపీడీవో గ్యామ సందర్శించి రికార్డు లను తనిఖీ చేశారు. పల్లెప్ర గతి పనులు, పల్లె ప్రకృతి వనం, అంగన్‌వాడీ కేంద్రా న్ని, ప్రభుత్వ ఉన్నత పాఠ శాల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు విధులను సక్రమంగా నిర్వహించాలని సూచిచంరా. అనం తరం సర్పంచ్ మాధురి వెంకటేశ్ ఎంపీడీవో కె.గ్యామను శాలువాతో సత్కరించారు.





టీఎస్ఆర్టీసీ మేడ్చల్ డిపో కానిస్టేబుల్ ప్రదీప్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఆయనను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ శనివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో సత్క రించి, సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు.

–మేడ్చల్, అక్టోబర్ 7

## 29న మాస్టర్ అథ్లెట్ల ఎంపిక

మాదాపూర్, అక్టోబర్ 7: చందానగ ర్‌లోని పీజేఆర్ స్టేడియంలో ఈ నెల 29న మాస్టర్ అథ్లెట్ల ఎంపిక జరుగను న్నట్లు రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెట్ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ తెలి పారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో శనివారం మాస్టర్ అథ్లెట్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాస్టర్ అథ్లెట్లు జాతీయ పోటీల్లో పత కాలు సాధించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 8 నుంచి 10 వరకు నిర్వహించే జాతీయ అథ్లెట్ల పోటీలకు ఈ నెల 29న రంగా రెడ్డి జిల్లా నుంచి అథ్లెట్ల ఎంపికను చేయ నున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా ట్రెజరర్ స్వాతి గౌడ్, చిరంజీవులు, డగ్లస్,రత్నం, మానస, శివలీల, రాజు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న విద్యార్థి

మేడ్చల్, అక్టోబర్ 7: రక్తదానం ప్రాణదానంతో సమానమని సీఎం ఆర్ విద్యా సంస్థల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. గుండ్లపో చంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ దవాఖానలో శనివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సీఎంఆర్ దవాఖాన డైరెక్టర్ డాక్టర్ అలీబేగ్, సీఎంఆర్ టీసీ డైరెక్టర్ రాజి రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, పీఆర్‌వో దుర్గా ప్రసాద్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవో సాహుల్, మోపిదేవి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రజావాణి రద్దు

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7: ఈనెల 9న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున సోమవారం జరిగే ప్రజా వాణిని రద్దు చేస్తున్నట్లు, ప్రజలు దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి రావద్దని, ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ప్రగతి ఫలాలు వనవాసిలకు చేరాలి

ఘట్‌కేసర్,అక్టోబర్7: ప్రగతి ఫలాలు వనవాసిలకు అందేలా చర్యలు తీసుకోవాలని వనవాసి కల్యాణ పరిషత్ జాతీయ అధ్యక్షుడు శ్రీరామ చంద్ర ఖరాడి అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో వన వాసి కల్యాణ పరిషత్ జాతీయ వార్షిక సదస్సును నిర్వహించారు.వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 750 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజర య్యారు.పరిషత్ ఉపాధ్యక్షుడు హెచ్.కె. డాక్టర్ నాగు,జాతీయ ఆర్గనై జింగ్ సెక్రటరీ రమేశ్‌బాబు,ప్రతినిధులు చలపతి,పద్మ,అడ్వకేట్ సతీష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



కీసరలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న వెంకటేశ్ ముదిరాజ్

కీసర, అక్టోబర్ 7: కీసరగుట్టలో సుబ్బమ్మ అనారోగ్యంతో మృతిచెం దడంతో శనివారం బీఆర్ఎస్ నేతలు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిం చారు. నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ రూ.10వేలు, గుర్రం శ్రీధర్‌రెడ్డి రూ.10వేలు, బెలిదే రమేశ్‌గుప్త రూ.5వేల చొప్పున మృతురాలు కుటుం బానికి ఆర్థిక సాయం చేశారు.